తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
అనునిత్యం ప్రజల పక్షం
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ సంపుటి : 2 సంచిక : 224 శనివారం 04 - 01 - 2025 పేజిలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

# టార్గెట్ 2050

## యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి



- పెరుగుతున్న జనాభా దృష్ట్యా నీటి అవసరాల కోసం ప్రణాళికలు రూపొందించండి
- జలమండలి తన సొంత ఆదాయాన్ని పెంచుకోవాలి
- మంజీరా పాత పైపులైన్లకు ప్రత్యామ్నాయంగా కొత్త ఆధునిక పైపులైన్లు వేయాలి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
2050 నాటికి హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన మంచినీటి సరఫరా మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తేవడానికి ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జలమండలి బోర్డు సమావేశం జరగడం విశేషం. ఈ సమావేశం హైదరాబాదులోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించబడింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సరఫరా కోసం గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టును విస్తరించాలని నిర్ణయించారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీల నీటి సరఫరాకు బదులుగా, మహానగరానికి అవసరమైన 20 టీఎంసీల నీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అంతేకాక, మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నదుల నుండి జరుగుతున్న నీటి సరఫరాను మరింత మెరుగుపరచాలని, 1965లో మంజీరా ద్వారా వేసిన పాత పైపులైన్లకు ప్రత్యామ్నాయంగా కొత్త ఆధునిక పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సీఎం ఆదేశించారు. సమావేశంలో జలమండలి ఆర్థిక నిర్వహణ, ఆదాయ వ్యయాలపై సమగ్ర చర్చ జరిగింది. జలమండలి తన సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను పరిశీలించాలని, నూతన ప్రాజెక్టులకు అవసరమైన నిధులను తక్కువ వడ్డీ రుణాల రూపంలో సమకూర్చుకోవాలని సూచించారు. దీనికి సంబంధించిన ప్రాజెక్టు డీపీఆర్లు త్వరితగతిన సిద్ధం చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

అంతేకాక, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాతో పాటు సివరేజీ వ్యవస్థను కూడా ఆధునీకరించడానికి, ప్రత్యేక ఏజెన్సీలు, కన్సల్టెన్సీల సహకారంతో సమగ్ర అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జలమండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒకే సంవత్సరంలో

# రాష్ట్రంలో సామాజిక మార్పు



- ఉద్యోగుల సమస్యలపై చర్చలు
- గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరణ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే సంవత్సరంలో రాష్ట్రంలో సామాజిక మార్పు సాధించామని, ఆర్థికపరమైన మార్పులు తీసుకురావడానికి మరికొంత సమయం అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తర్వాత ఆయన ఈ మాటలు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఉద్యోగుల పాత్ర కీలకం**

రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరవేసే క్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి, వారికి నష్టం కలిగించే నిర్ణయాలు ప్రభుత్వం ఎప్పటికీ తీసుకోదని హామీ ఇచ్చారు. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని, నిరసనలు, ధర్నాలు అవసరం లేదన్నారు.

**ఆర్థిక పరిస్థితుల అవగాహన**

గత పదేళ్ల పరిపాలనలో అవినీతి, విధాన దౌర్బల్యాలు పరిపాలన వ్యవస్థను నాశనం చేశాయని, అయితే తన ప్రభుత్వం ఆ వ్యవస్థను పునరుద్ధరించే ప్రయత్నంలో ఉందని సీఎం వివరించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వానికి నెలకు రూ. 22,500 కోట్లు అవసరం ఉండగా, రూ. 18,500 కోట్లే ఆదాయం వస్తోందని తెలిపారు. ఈ లోటు కారణంగా కొన్ని సమస్యలు తక్షణం పరిష్కరించలేకపోతున్నామని సీఎం చెప్పారు.

మిగతా 2 లో

---

సినీనటుడు అల్లుఅర్జున్ కు

# భారీ ఊరట




-బన్నీకి రెగ్యులర్ బెయిల్ మంజూరు
-ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు హాజరవ్వాలంటు షరతు

2లో

---





# స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

### -మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
తమ ప్రభుత్వం స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్

మిగతా 2 లో

---

# తెలంగాణ మణిహారం

## ట్రిపుల్ ఆర్ భూసేకరణను వేగవంతం చేయండి

### -ట్రిపుల్ ఆర్ భూసేకరణపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ మణిహారంగా పేరుగాంచిన రీజినల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్ )నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,

మిగతా 2 లో

---

# రైతు బంధును బొంద పెట్టే ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం

### -రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన కేటీఆర్



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
రైతు బంధు పథకం అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును శాసించే స్థాయికి సీఎం కేసీఆర్

2లో

---



# బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే

### – ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్..

2లో

---

## స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన

# కాంగ్రెస్ పార్టీ



మిగతా 2 లో

### ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒకే సంవత్సరంలో

# రాష్ట్రంలో సామాజిక మార్పు

**ఉద్యోగుల జీతభత్యాల కోసం వెచ్చింపు**

ప్రస్తుతం అందుతున్న ఆదాయంలో రూ. 6,500 కోట్లు ఉద్యోగుల జీతభత్యాలకు, రూ. 6,500 కోట్లు అప్పుల చెల్లింపులకు వెచ్చిస్తున్నామని, మిగిలిన రూ. 5,500 కోట్లు సంక్షేమ పథకాలకు కేటాయిస్తున్నామని సీఎం వివరించారు. అయితే ప్రభుత్వానికి ప్రతీ నెల అవసరమైన మొత్తం రూ. 30 వేల కోట్లు కాగా, ఈ లోటును తీర్చడానికి ఉద్యోగుల సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై స్పష్టత**

సర్వశిక్షా అభియాన్ వంటి కేంద్ర పథకాల కింద పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధం చేయడం సాధ్యం కాదని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలూ తీసుకోలేమని సీఎం స్పష్టం చేశారు. కొందరు రాజకీయ కారణాలతో ఉద్యోగులను భ్రాంతికి గురిచేస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి హామీ

ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని కార్యాచరణ పథకం ప్రకారం పరిష్కరించనున్నట్లు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాయిని రాజేందర్ తో పాటు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ మణిహారం ట్రిపుల్ ఆర్ భూసేకరణను వేగవంతం చేయండి

మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఆర్‌ఆర్‌ఆర్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు.

అటవీ శాఖ పరిధిలో ఉన్న అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని, ఇందుకోసం అటవీ మరియు ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టంగా తెలిపారు. రెండు శాఖల్లో ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు.

నాగ్‌పూర్-విజయవాడ కారిడార్:

ఈ కారిడార్‌కు సంబంధించిన తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న భూసేకరణ ప్రక్రియను సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

-గ్రామాలకు బీటీ రోడ్లు:

రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రాలకు బీటీ రోడ్ల నిర్మాణం తప్పనిసరిగా ఉండాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీలైనంత వెడల్పుతో డిజైన్ చేయాలని పేర్కొన్నారు. ఇందుకు విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సినీనటుడు అల్లుఅర్జున్ కు భారీ ఊరట

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన కేసులో హీరో అల్లు అర్జున్‌కు భారీ ఊరట లభించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరైంది. నాంపల్లి కోర్టు శుక్రవారం ఈ మేరకు తీర్పునిచ్చింది. అల్లు అర్జున్ న్యాయవాది వాదనలను ఏకీభవించిన న్యాయస్థానం.. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్‌పై బిఎన్ఎస్ యాక్ట్ 105 వర్తించదని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో అల్లు అర్జున్ ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ కారణం కాదని వాదించారు. సంఘటన జరిగిన ప్రాంతానికి, అల్లు అర్జున్ వచ్చిన ప్రాంతానికి 30 మీటర్లు దూరం ఉందని కోర్టుకు వివరించారు న్యాయవాది.

అయితే, అల్లు అర్జున్ రావడం వలనే తోపులాట జరిగి, తొక్కిసలాట జరిగిందని పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. అల్లు అర్జున్ రాకపోతే ఈ సంఘటన జరిగి ఉండేది కాదున్నారు పీపీ. అల్లు అర్జున్ పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. అతనికి బెయిల్ మంజూరు చేస్తే కేసు విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పీపీ వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు ధర్మాసనం.. అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. రూ. 50 వేలు, రెండు పూచికత్తులపై ఈ బెయిల్ మంజూరు చేసింది. కాగా, ప్రస్తుత అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు.

కోర్టు విధించిన షరతులివే..

అల్లు అర్జున్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం.. కొన్ని షరతులు విధించింది. తొలుత అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ రూ. 50 వేలు, రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. సాక్షులను ఏ విధంగానూ ప్రభావితం చేయొద్దని సూచించింది. కేసును ప్రభావితం చేసే విధంగా బహిరంగంగా ఎలాంటి కామెంట్స్ చేయొద్దని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు వ్యక్తిగతంగా విచారణ హాజరు కావాలని షరతు విధించింది.

డిసెంబర్ 4వ తేదీన పుష్ప 2 ప్రీమియర్ షో విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్దకు హీరో అల్లు అర్జున్, ఆయన కుటుంబ సభ్యులు, నటి రష్మిక మందన, ఇతర చిత్ర బృందం వచ్చారు. ఈ క్రమంలో వీరిని చూసేందుకు థియేటర్ వద్దకు భారీగా అభిమానులు తరలి వచ్చారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు తీవ్ర గాయాలపాలై ఇప్పటికీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనమైంది. చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్ సహా 18 మందిపై కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి ఒక రోజు జైల్లో కూడా ఉంచారు. కోర్టుకు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి బయటకు వచ్చాడు. ఇప్పుడు రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ పిటిషన్ వేయగా.. కోర్టు మంజూరు చేసింది.

# స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పుల్లెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉంది -పుల్లెల గోపి చంద్

దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

# రైతు బంధును బొంద పెట్టే ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం

తీసుకు వచ్చారని గుర్తు చేశారు. కానీ రైతులు యాచించే స్థితికి కాంగ్రెస్ నేతలు తీసుకు వచ్చారని మండిపడ్డారు.

ఈ ప్రభుత్వానికి సిగ్గుందా? అంటూ రేవంత్ సర్కార్‌పై ఆయన నిప్పులు చెరిగారు. రైతుల మీద ప్రేమతో రైతు బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా ఇంకా రైతు బంధు ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ పేరిట ఈ కాంగ్రెస్ నేతలు బిల్డప్ ఇచ్చారన్నారు.

ఇప్పుడేమో రైతులు ప్రమాణ పత్రం ఇవ్వాలంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఆయన ఎండగట్టారు. అయితే ప్రమాణ పత్రం ఇవ్వాల్సింది రైతులు కాదు... రేవంత్ ప్రభుత్వమేనంటూ ఆయన స్పష్టం చేశారు. ఎంత మందికి రుణ మాఫీ చేశారు.. బోనస్ ఎంత మందికి ఇచ్చారో డిక్లరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైతు బంధును బొంద పెట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రూ. 22 వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయిందనటం శుద్ధ తప్పు అని ప్రభుత్వ పెద్దల ఆరోపణలను ఆయన ఖండించారు. ప్రమాణ పత్రం ఎందుకు ఇవ్వాలో.. ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ ఈ సందర్భంగా రైతులకు ఆయన సూచించారు. రైతు బంధు బాకీపై ఊరూరా పోస్టర్లు వేస్తామని ప్రకటించారు.

అయినా.. రూ. 22 వేల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయో చెప్పే దమ్ముందా? మీకు అంటూ కాంగ్రెస్ పెద్దలను బల్లగుద్ది మరి ప్రశ్నించారు. ఎంత మంది కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తారో చెప్పాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. శనివారం నుంచి పార్టీ నేతలందరూ క్షేత్ర స్థాయిలో రైతులను అప్రమత్తం చేయాలని బీఆర్ఎస్ కేడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. శనివారం జరిగే కేబినెట్‌లో రైతు భరోసాపై సరైన నిర్ణయం తీసుకోవాలంటూ రేవంత్ ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన కాంగ్రెస్ పార్టీ

### -జిల్లాల పర్యటనకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఇందులో భాగంగానే జిల్లాల పర్యటనకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్లాన్ చేసుకున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు జిల్లాల్లో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించనున్నారు. ఆయా జిల్లాల్లో పార్టీ నేతలతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమావేశం నిర్వహించనున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ , కరీంనగర్ జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా నేతలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిశానిర్దేశం చేయనున్నారు.

పదేళ్లు బీసీలను అణగదొక్కారు: మహేష్ కుమార్‌గౌడ్

ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు మహేష్‌కుమార్‌గౌడ్ కౌంటర్ ఇచ్చారు. బీసీల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. పదేళ్లు బీసీలను అణగదొక్కి అగ్రవర్ణాలకే అంకితమయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల మాటలను ప్రజలు నమ్మరని మహేష్‌గౌడ్ అన్నారు. బీసీలకు కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తనలాంటి సామాన్య కార్యకర్తకు టీపీసీసీ ఇవ్వడంతో పాటు బీసీల డిపార్ట్‌మెంట్‌కు అత్యధిక నిధులు ఇచ్చిందని మహేష్‌గౌడ్ పేర్కొన్నారు.

# బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. “సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలి. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు. కానీ, భారతదేశంలో కులాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మ్నెక్కాలి. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేంది. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారు. పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. ఇందిరమ్మ రాజ్యమని ఇవాళ గొప్పలు చెప్తున్నారు. ఆమె హయాంలోనూ మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని” ఆమె మండిపడ్డారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# నిబద్ధతగల కమ్యూనిస్టు చాట్ల ఏసు

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సీపీఐ సీనియర్ నాయకులు నాగిలిగొండ మాజీ సర్పంచ్ చాట్ల ఏసు నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. ఏసు ప్రధమ వర్ధంతి సభ శుక్రవారం నాగిలిగొండ గ్రామంలో జరిగింది. ఈ నభకు భాగం హేమంతరావు హాజరై ఏసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఏసు బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి ఏసుపాత్ర ఎనలేనిదన్నారు. పార్టీఐలోపేతం కోసం జరిగిన ఉద్యమాల్లో జైలు జీవితం గడిపిన చరిత్ర ఏసు దన్నారు. నాగిలిగొండ అభివృద్ధిలో ఏసు పాత్ర ఎనలేనిదన్నారు. ఏసు కుటుంయిాజానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఏసు ఆశయసాధనకోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కాభ్యక్రమంలో పార్టీ జిల్లా సహాయకార్యదర్శి దండి నురేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జుమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్రబాబు, మండల నాయకులు పదిమల వెంకటనర్సయ్య, షేక్ చిన్న జాన్, అరికొట్ల భాస్కర్, పంది వుల్లయ్య, చాట్ల రమేష్, వేపూరి నర్సయ్య, అద్దంకి ఏలియా, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపూరి సీతయ్యకి సన్మానం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా 50సంవత్సరాలుగా సీపీఐ పార్టీ సభ్యత్వం కల్గిన నాగిలిగొండ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు ఏపూరి సీతయ్య దంపతులను సీపీఐ జాతియనమితి సభ్యులు భాగం హేమంతరావు శుక్రవారం నాగిలిగొండ గ్రామంలో సన్మానించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ 99 ఏళ్ల కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ చరిత్రలో అనేక పోరాటాలు, ప్రజా ఉద్యమాలు, త్యాగాలు ఉన్నాయని, కార్మిక, కర్షక, హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు. దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతందని మతోన్మాద శక్తులు బరితెగించిన వేళ దేశంలో లోకకవాదం ప్రమాదంలో పడిందని, బీజేపీతో దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. కమ్యునిస్టు పార్టీ చరిత్రలో పోరాటాల పురిటిగడ్డగా ఖమ్మం జిల్లా ఖ్యాతి గడించిందన్నారు. జిల్లాలో ప్రతిగ్రామానికి ప్రతి కుటుంబానికి ఉద్యమ చరిత్ర ఉందన్నారు. పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ప్రజాపోరాటాలకు పునరంకితమవుదామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయకార్యదర్శి దండి నురేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జుమ్ముల సికిందర్ రెడ్డి, ఎర్రబాలు, మండల నాయకులు పదిమల వెంకటనర్సయ్య, షైక్ చిన్న జాన్, అరికొట్ల భాన్కర్,పంది వుల్లయ్య, చాట్ల రమేష్, ఎపూరి నర్సయ్య అద్దంకి ఏలియా, మాజీ సర్పంచ్ చాట్ల మురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు.....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లె మడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు.
డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస పనులకు వెళ్లి అనుమానాస్పద వ్యక్తి మృతి

## కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ యువ నాయకుడు సురేష్ కుమార్



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పానుగంటి పెంటయ్య (50) వలస పనుల నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ జిల్లాకు వలస వెళ్లడం జరిగింది.వెళ్తూ అనంతపూర్ రైల్వే స్టేషన్ లో అనుమదాస్పద స్థితిలో మృతి చెందాడని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు పానుగంటి సురేష్ కుమార్ శుక్రవారం అక్కడికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతపూర్ వెళ్లి రైల్వే పోలీస్ స్టేషన్లో వివరాలు సేకరించి సంఘటన స్థలాన్ని పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి అక్కడికి తీసుకెళ్లిన మేస్త్రితో మరియు అక్కడున్న పోలీసులతో మాట్లాడి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# యాదవులకు జనాభా ప్రాతిపదికగా చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి

## -అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వక్తల డిమాండ్




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు, ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విషయాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్ శుభం కన్వెన్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న యాదవులకు చట్ట సభలలో గాని రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో గాని, జిల్లాస్థాయి పదవులలో గాని నేటి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని, గత ప్రభుత్వంలోనే కనీసం గుడ్డిలో మెల్లగా అన్నట్లు అవకాశాలు వచ్చాయని, ఈనాటి అధికారపార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, ఇదే విధంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ సత్తా చూపక తప్పదని, వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను, జిల్లాస్థాయి పదవులను ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్, ఈశ్వరమ్మ, మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్, మేకల రాజేందర్, బొంతు శ్రీదేవి యాదవ్, గొర్ల యశ్వంత్, బమ్మిడి శ్రీనివాస్ పోచబోయిన శ్రీహరి, మైల్ కోల్ మహేందర్, శేఖర్ యాదవ్, యడ్ల హరిబాబు, తోడేటి లింగరాజు, పల్లెబోయిన శ్రీనివాన్ వేల్పుల రవికుమార్, మేకల మల్లికార్జునరావు మరియు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అక్షర మూర్తి సావిత్రిబాయి పూలే




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** స్థానిక ఎస్ఆర్ %ఢ% బిజి ఎన్ఆర్ (స్వయం ప్రతిపత్తి) మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.మొహ్మద్ జాకీరుల్లా మరియు వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్. బాణోత్ రెడ్డి , ఏ .ఎల్.న్ శాస్త్రి మాట్లాడుతూ సంఘ సంస్కర్త మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయిని అయిన సావిత్రిబాయి పూలే మహిళ సాధికారతకు నిలువెత్తు రూపం అని కొనియాడారు అనంతరం సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర టెలి ఫిల్మ్ ను విద్యార్థులకు చూపించి, ఆమె చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్.జె.అనురాధ, సభ్యులు ఎస్.బిందు,డాక్టర్.గౌస్,డాక్టర్.డి.సుజాత,జె.అనితకుమారి,ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్.సునంద,డాక్టర్.రమా సత్యవతి,కళాశాలఅధ్యాపక,అధ్యపేకేతర బృందం మరియు విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

> 'మనం చస్తే కొన్ని గంటల్లో నలుగురు మోసుకెళ్తారు
> అదే మనసు చస్తే యేండ్ల తరబడి మనమే మోసుకు తిరగాలి..
> ప్రాణం లేని జ్ఞాపకాలని
> తగలపెట్టలేక తవ్వి పెట్టలేక
> కాటికాపరి బతుకు బతకాలి" ..!!
>
> రాధికా ప్రియ

# ప్రతి స్త్రీ విముక్తికి విద్య కీలకం – గుండాల కృష్ణ

**●యస్.బి.ఐ.టి. లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం**
**●సావిత్రీబాయి పూలే 194వ జయంతిని కొనియాడిన మహిళా విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు**



**ఖమ్మం బ్యూరో , తెలంగాణ ముచ్చట్లు:**
సమాజంలో స్త్రీకి విముక్తి కేవలం విద్య ద్వారానే లభిస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్త్రీల అణిచివేతకు, సామాజిక మరియు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం విద్య మాత్రమే పరిష్కారం చూపిస్తుందని కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళల సదస్సులో విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేవలం మహిళలను చైతన్య పరచడమే కాక తను చదువుకోవడంతో పాటు, సొంతంగా స్కూల్ను స్థాపించి ఇతర మహిళలకు విద్యను అందుబాటులో ఉంచి ఆదర్శంగా నిలిచారని వారు తెలిపారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ను గౌరవించుకోవడం యావత్ మహిళా సమాజాన్ని గౌరవించుకోవడమే అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఆనాటి సామాజిక రుగ్మతులకు వ్యతిరేకంగా పోరాడి నిబడటమే కాక స్టైఫెండ్లను అందించి మరీ విద్యను ప్రోత్సహించే వినూత్న విధానం చాలా మంది మహిళలను మొదటిసారిగా తరగతి గదుల్లోకి అడుగు పెట్టేలా ప్రోత్సహించింది అని వారు కొనియాడారు.

సావిత్రిబాయి పూలే కేవలం మహిళా సమజోధరణకి పరిమితం కాలేదని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడి, వితంతు పునర్వివాహాలకు మద్దతు ఇచ్చాని కళాశాల వైస్ ఛైర్ పర్సన్ గుండాల కవిత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాణ్యం మహిళా ఉపాధ్యాయులందరిని శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థినులతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి భూక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం లో భాగం గా రఘునాధపాలెం గల సత్తుపల్లి మరియు నేలకొండపల్లి కి చెందిన కళాశాల లో మొక్కలు నాటించడం మరియు ఎస్సె రైటింగ్, పెడ్జ్ టేకింగ్, అవేర్నెస్, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందుకు సహకరించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ అనిత కి, శిరీష కి మరియు కళాశాలల యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు–పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు చైనీస్ మాంజా వినియోగం, అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు తీసుకొవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు, పక్షులకు, జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.


# కేసీఆర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.కేసీఆర్ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు,భగవంతున్ని ప్రార్థించారు.

# పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన ముదిగొండ ఇన్స్పెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ తెలిపారు.
బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన సైబర్ సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో ముదిగొండ పోలీస్ స్టేషన్ లోయజమానులకు ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా ముదిగొండ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు రెండు లక్షల విలువ గల 13 ఫోన్లను బ్లాక్ చేసి,వాటిని ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.
ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న.. నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం




సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను, కోటేశ్వరరావు సిఐ అభినందించారు.

# ముగ్గురు పేకాటరాయుళ్లు అదుపులోకి తీసుకొన్న టాస్క్ ఫోర్స్, అర్బన్ పోలీసులు..

## –ఇన్స్పెక్టర్ ఖానాపురం హవేలీ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కొంతమంది పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్, ఖానాపురం హవేలీ పోలీసులు కలసి నగరంలోని కైకొండయిగూడెం గ్రామంలో తనిఖీలు నిర్వహించి పేకాట అదుతున్న ముగ్గురుని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పారిపోయారని ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. పేకాట అదుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ రమణమూర్తి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ,ఖానాపురం హవేలీ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఏడుగురు లో ముగ్గురు ని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.1950– నగదు, 2 బైకులు , 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.
నిందుతులపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడితే ఏలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.
నిందితుల వివరాలు
1) పులుగుజ్జ.సారయ్య కైకొండాయిగూడెం , ఖమ్మం.
2) అంకర్ల వీరబాబు కైకొండాయిగూడెం,
3)తోట.రమణయ్య, కైకొండాయిగూడెం,
4) కోడిరెక్కల.సీతారాములు కైకొండాయిగూడెం.(పరారీలో ఉన్నారు)
5)కట్టా.నరేష్, కైకొండాయిగూడెం.(పరారీలో ఉన్నారు)
6)శీలం.శివ, కైకొండాయిగూడెం.(పరారీలో ఉన్నారు)
7)పిట్టల.వేణు, కైకొండాయిగూడెం.(పరారీలో ఉన్నారు)

# మహిళా సాధికారతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**మహిళా సాధికారతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం అందుకు నిదర్శనమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయినిల సన్మాన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.
అణగారిన వర్గాలలో అక్షర జ్ఞానం నింపేందుకు సావిత్రిబాయి పూలే నిరంతరం శ్రమించిందని భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలా పనిచేసిన ఆమె సేవలను మనం ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచ్చీత్ గాంగ్వర్, జిల్లా ఎస్పీ గిరిధర్ కలిసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ జయసుధా మధు గౌడ్, బ్రహ్మం చారి,జిల్లా దిశ కమిటీ సభ్యుడు శంకర నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విస్తృత పర్యటన

## రెండు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి





**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%ఙ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.

కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...

ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామన్నారు. గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. జిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తామని, అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సింగరేణి కొత్తగూడెం ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు.

కొత్తగూడెంలో ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి చేస్తామన్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి.. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ...

జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండగను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం రోజున ఈ వేడుక ప్రారంభమవుతుందని తెలిపారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది , ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది, బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్, జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుందని పేర్కొన్నారు.

అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్ , ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 3 పథకాలు


- స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో 2 బంగారు పతకాలు, 1 కాంస్య పతకం
- జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

సీఎం కప్ లో భాగంగా, ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 2వ తేదీ వరకు జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతకం, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుల్లో 66 కేజీల పురుషుల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, 57 కేజీల మహిళల విభాగంలో బట్టు శ్వేత కి బంగారు పతకం, 62 కేజీల విభాగంలో ఎస్కే రేష్మా కి కాంస్య పతకం వచ్చినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, పరంధామ రెడ్డి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు, వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి.






## – ప్రమాదంలో మరో నలుగురికీ తీవ్ర గాయాలు.

**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**

నర్సాపూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో మేడలమ్మ గుడి పరిసర ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో నలుగురు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకెళితే నర్సాపూర్ పంచాయతీరాజ్ శాఖలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న పాప గారి మనిషా రెడ్డి ( 22) ఆఫీస్ కు ఆటోలో హైదరాబాద్ నర్సాపూర్ కు వస్తున్నారు. అలాగే రుస్తుంపేట చెందిన దూడి ఐశ్వర్య హైదరాబాద్ నగరంలో ఇంటర్ చదువుతుంది. సూరారం కు చెందిన మరో వ్యక్తి మొత్తం ముగ్గురు నర్సాపూర్ కు ఆటోలో వస్తున్న క్రమంలో మెదక్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు మేడలమ్మ వద్దకు రాగానే కారు ఆటోను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఏఈ మనిషా రెడ్డి, దుడి ఐశ్వర్య మరో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా వెనక ఆటోలో ఉన్న మరో ఆటోలో ఉన్న 5 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నర్సాపూర్ పట్టణంలోని ఐదో వార్డు చెందిన వీరు హైదరాబాద్ నగరం నుంచి కూరగాయలు తీసుకొని వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



కాగా ఏఈ మనీషా రెడ్డి సంగారెడ్డిలో క్వాలిటీ కంట్రోల్ ఏఈ గా పనిచేస్తుండగా డిప్యూటేషన్ పై నర్సాపూర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈగా వారం రోజుల క్రితం బదిలీపై వచ్చారు. అంతలోనే మృతి ఒడిలోకి చేరడంతో కుత్బుల్లాపూర్ గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జనోద్ధరణకు పాటుపడిన మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే

## టీఎన్జీవోఎస్ బాలకృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ నందు తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయులు సంఘసంస్కర్త స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా గగ్గురీ బాలకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహోన్నత వ్యక్తి అని ఆ రోజుల్లోనే బాల్య వివాహాలను నిర్మూలించి, స్త్రీ జనోద్ధరణకు పాటుపడిన మహనీయురాలు అని, ఆమె యావత్తు భారతదేశం గుర్తుంచుకోవలసి వ్యక్తి అని తెలుపుతూ.. ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం గర్వకారణం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పడిగ నరసింహారావు గాంధీ మల్లికార్జున ప్రసాద్ మధుసూదన్ రావు లింగమూర్తి వెంకట నరసయ్య చంద్రలేఖ ప్రమోద్ రాజ్యలక్ష్మి గంగరాజు శాంతకుమారి బ్రహ్మం శ్రీనివాస్ నికిత రాజు వెంకటరమణ విజయ్ కుమారి శ్రీదేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు:** 2025-26 విద్యాసంవత్సరానికి తెలంగాణ గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ బాలబాలికలకు ఇంగ్లీష్ మీడియంలో ఐదవ తరగతిలో ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ప్రకటించారు. ఈ పరీక్ష ద్వారా మెరిట్ ఆధారంగా నిష్ణాతులైన విద్యార్థులను ఎంపికచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.తన కార్యాలయంలో ఆర్‌సిఓ గురుకులం నాగార్జునరావు, ప్రిన్సిపాల్ సమక్షంలో ఈ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు సంబంధించిన ఫ్లెక్సీలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, ఐదవ తరగతి ప్రవేశాలకు మాత్రమే కాకుండా, ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు బ్యాక్‌లాగ్ ప్రవేశాలకూ దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. అలాగే ఎస్ఓఈ పాఠశాలలో 8వ తరగతిలో ప్రవేశాలకు కూడా ఈ ప్రక్రియ వర్తిస్తుందని వెల్లడించారు.దరఖాస్తుదారులు %ష్ట్రజూం:ꟹ/స్త్రషెవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా మాత్రమే తమ దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. దరఖాస్తుకు కులం సర్టిఫికెట్ నంబర్, ఆదాయం సర్టిఫికెట్ నంబర్, ఆధార్ కార్డు నంబర్, బర్త్ సర్టిఫికెట్, మరియు విద్యార్థి ఫోటో తప్పనిసరిగా జతచేయాలని సూచించారు.సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బందులు ఎదురవుతాయన్నవారికి జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను 2025 ఫిబ్రవరి 1 నాటికి పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ హేమలత, ఫ్యాకల్టీ సభ్యురాలు సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించిన సంగమ్మను పరామర్శించిన మండల వైద్యాధికారి డాక్టర్ హర్షిత.

- ప్రభుత్వ ఆసుపత్రిలో సంగమ్మకు మెరుగైన వైద్యం అందిస్తాం..



**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:** పత్రికలో ప్రచురించిన కథనానికి వైద్యాధికారులు స్పందించారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని శేరిపల్లి గ్రామాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హర్షిత, ఎల్లకుర్తి పల్లె దవాఖానా వైద్యాధికారి ఉదయభాను లు, పట్లోళ్ల సంగమ్మ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. సంగమ్మకు మెరుగైన వైద్యం అందిస్తాం అని చెప్పి టేక్మాల్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందించారు. సంగమ్మ కు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేలా చూస్తామని సంగమ్మకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులున్నా మా దృష్టికి తేవాలని ఆరోగ్యపరంగా ఇబ్బందులు తలెత్తిన వైద్యం విషయంలో పూర్తి బాధ్యత తమదే నంటూ గ్రామ పెద్దల సమక్షంలో సంగమ్మ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చిన మండల వైద్యాధికారి, ఈ విషయంపై డాక్టర్ హర్షిత ను విలేకరులు వివరణ కోరగా అందుకు నిరాకరించిన డాక్టర్ సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటామని. మాపై అధికారులను అడిగి వివరణ ఇస్తామంటూ అక్కడినుంచి వెళ్లిపోయారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**వేలేరు,తెలంగాణ ముచ్చట్లు:**వేలేరు మండలంలోని మలికుదుర్ల గ్రామంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను కాంగ్రెస్ నాయకుడు బొజ్జ రాజు సత్కరించారు. తమ తండ్రి జ్ఞాపకార్థంగా బొజ్జ సమ్మయ్య, బొజ్జ రాజు, బొజ్జ మల్లికార్జున్ కలిసి పాఠశాలకు ?10,000 విలువైన క్రీడా సామాగ్రిని అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇజ్జగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు,:**
దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.

రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు.

ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు.

మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు.

ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు.

రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ రాజ్.

**- అభివృద్ధి సంక్షేమంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు సమిష్టిగా పని చేయాలి...**

**ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:**
నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు వెల్లి విరియాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు.
శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, సంబంధిత కలెక్టరేట్ సూపర్డెంట్ సంబంధిత జిల్లా అధికారులు, టిజి ఓస్, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు.

ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పూల బొకేలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలనే కాంక్ష అభినందనీయమన్నారు. నోట్ పుస్తకాలు పెన్నులు అందించిన అధికారులు అభినందించారు.. త్వరలోనే వాటిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వివిధ శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు





## జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**
శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.

ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు,రైతులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి పెద్ద చెరువు మరమ్మతుల కోసమై కోటి 12 లక్షల రూపాయలను మంజూరు చేయించి చెరువుల బలుపేతానికి కృషిచేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డిని పెద్దమందరడి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి వెంకటస్వామి , వనపర్తి జిల్లా యువజన అధ్యక్షుడు ఆదిత్య మరియు మాజీ ఎస్ఎంసి చైర్మన్ టైలర్ రవి, టిఎంఆర్ నాయకులు ఎస్ రాఘవేందర్, గొల్ల పుల్లన్న యాదవ్, బోయ స్వామి, నీలం రవి, గట్టు రాజశేఖర్ ,సాయికుమార్, కిషోర్, లోకేష్ మరియు రైతులు పాల్గొని రైతుల తరపున మరియు పెద్దమందడి గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# పాఠశాలలో మహాత్మ జ్యోతిబా పూలే- సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలి

## -బీసీ సంక్షేప సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు క్రిష్ణ మనోహర్ గౌడ్ గౌడ్



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సావిత్రిబాయి పూలే,

మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ మనోహర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణా చౌరస్తా లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణ మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి 194 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం క్రిష్ణ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ.. నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడాన్ని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆహ్వానిస్తుందనీ హర్ష వ్యక్తం చేశారు.భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, సమాజం కోసం ఎన్నో రకాల ఒడిదొడుకులు ఎదుర్కొంటూ మహిళలలో చైతన్యం కలిగించి ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన సంఘసంస్కర్త భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ,వారిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని వారి జీవిత చరిత్ర, తెలుసుకోవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు, సావిత్రిబాయి పూలే. అట్టడుగు వర్గాల, మహిళల హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను దిక్కరించిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలీయంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందనీ. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పెకలించి, మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి అని క్రిష్ణ మనోహర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రంలో బిసి సంఘాల నాయకులు, విద్యార్థి జెఎసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు** కాజిపేట్ బాపూజీ నగర్ లోని పోచమ్మ గుడి సమీపం లో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆ సంఘ సభ్యులు మాట్లాడుతూ మహిళలతోపాటు బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య అందించాలని, పోరాట స్ఫూర్తిని చాటిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని పలువురు కొనియాడారు. ఆమె చూపిన మార్గం సదా ఆచరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పప్పుల గోవర్ధన్, ముఖ్య సలహాదారులు కొండ్ర నర్సింగ్ రావు, బోయిని వెంకట్రావు, తండమల్ల వేణు, పరుష వెంకటరాజు, శేఖర్ బాచి, రాజేష్, మధ్యల కార్తీక్, బరాబరిశ్రీకాంత్ లతోపాటు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయినిలకు సముచిత గౌరవం


## వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి





**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించారు.తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినిలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని, జనవరి 3న నిర్వహించే సావిత్రిబాయ్ పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ లెవెల్ టి ఎల్ ఎం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు.భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళ లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే పేర్కొన్నారు .మహిళా ఉపాధ్యాయినిలను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులు అందరూ చదువుతోపాటు ఆటపాటలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు టై బెల్టుల ను అందజేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు మహిళా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జనవరి 3 న సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకను మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథులు వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నరు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ఇంట్లో ఒక మహిళ విద్యావంతులు ఉంటే కుటుంబం మొత్తాన్ని విద్యావంతులుగా తీర్చి దిద్దుతారని కితాబు ఇచ్చారు. సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే పెళ్లి చేసుకునే నాటికి చదువుకోలేదని కానీ జ్యోతిరావు పూలే విద్య నేర్పించడం వల్ల 18 సంవత్సరాల కె విద్యను అభ్యసించి భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా అవతరించిందని అన్నారు. మహిళల పట్ల ఎన్నో ఆశలు ఉన్న ఆ కాలంలో సావిత్రిబాయి పూలే తను విద్యా అభ్యసించి సమాజంలోని మహిళలకు పురుషులకు విద్యను నిపించేందుకు ఉపాధ్యాయురాలుగా పాఠశాలను ఏర్పాటు చేసిందని కొనియాడారు.

# మానవత్వం చాటుకున్న మద్దిగట్ల వాకింగ్ క్లబ్ సభ్యులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన వాకింగ్ క్లబ్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.క్లబ్బు సభ్యుడైన పెద్ద మొగులయ్య గారి తల్లి మీసాల లక్ష్మమ్మ (65)గురువారం అర్ధరాత్రి మృతి చెందడంతో ఉదయాన్నే విషయం తెలుసుకున్న వాకింగ్ క్లబ్ సభ్యులందరూ బాధితుడి ఇంటి వద్దకు చేరుకొని తక్షణ సహాయంగా 5000/- రూపాయలను అందజేశారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపిన వాకింగ్ క్లబ్ సభ్యులు లక్ష్మమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో వాకింగ్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కడియంను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ



**జఫర్గడ్, తెలంగాణ ముచ్చట్లు:** మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య శుక్రవారం ఉప్పుగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి హనుమకొండ లోని కనకదుర్గ కాలనిలో నివాసం ఉంటున్న స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరిని మర్యాదా పూర్వకంగా కలుసుకుని పూల బొకే ఇచ్చి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ సమస్యలు మరియు ధ్వంస చెరువు ఫిడర్ చానల్ ద్వారా వ్యవసాయ భూములకు నీళ్లు ఇవ్వడం గురించి కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన వారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి నీరు విడుదలచేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లంకల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక

- సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సమావేశం
- మధ్యాహ్నం 12 గంటలకు మీడియాతో ముఖాముఖి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నేడు 4వ తేదీ శనివారం ఖమ్మంకు రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తూ వస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను నిర్వహించారు. ఈనెల 4న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచులు మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ వర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కే ఏ పాల్ రాక సందర్భంగా నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు చేశారు.

# మహిళ ఉపాధ్యాయులకు గ్రామస్తులచే సన్మానం.

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు**
సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా వంగపహాడ్ ప్రాథమిక పాఠశాల మహిళ ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.
ఆదర్శ విప్లవ స్త్రీ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వంగపహాడ్ లో గల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ విద్య లేక వివేకం తగ్గింది, వివేకం లేక నీతి తగ్గింది, నీతిలేక పురోగతి తగ్గింది, పురోగతి లేక సంపద తగ్గింది, సంపద లేక శూద్రులు, స్త్రీలు వెనుకబడిపోయారు ఇంత అనర్థం అవిద్య వల్ల జరిగిందని ప్రజలను చైతన్యపరిచిన విప్లవ స్త్రీ పూలే దంపతులు 1846 నుండి 1876 వరకు 50 కి పైగా బాలికల పాఠశాలను నెలకొల్పి స్త్రీల చైతన్యానికి పునాది వేశారని పూలే సేవలను కొనియాడారు.
అనంతరం 2024 సంవత్సరంలో పాఠశాలలో కేవలం మూడు సెలవులను మాత్రమే వినియోగించుకొని పూర్తిస్థాయిలో పాఠశాలలో సేవలు అందించిన




మహముదా బాను సేవలను గ్రామస్తులు కొనియాడి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప,శ్రీలత,అరుణకుమారి, రాణి , మాలతీదేవి,శ్రీదేవి అంజనీ దేవి,కన్వీనర్ దోమ కుమార్.పొలం అనిల్ రెడ్డి,మార్త రవీందర్,నలుబోల రవీందర్, తిట్టే కుమారస్వామి,ఇంజపురి రాములు,గండు అశోక్ ,సుగుణాకర్, సూర్యనారాయణ, చంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

# తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సమాజంలో మహిళలు విద్యావంతుల్కైతే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని నామ పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్తగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పీడిత ప్రజలు, స్త్రీల విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతురాలు అని మాజీ ఎంపీ నామ కొనియాడారు. సావిత్రిబాయి పూలే పాత్ర భారతీయ చరిత్రలో మరపురానిదన్నారు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపంగా సావిత్రిబాయి పూలేను అభివర్ణించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు విద్యలో రాణించినప్పుడే సావిత్రి బాయి పూలేకు మనం ఇచ్చే ఘన నివాళి అని నామ పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళా మణులు రాణించి నప్పుడే భారతదేశం సమగ్ర పురోగతి సాధిస్తుందని అన్నారు. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందడుగు వేసినప్పుడే చట్టసభల్లో మహిళా ప్రతినిధులు పెరిగి, కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యం సాధించగలరని అభిప్రాయపడ్డారు. సమాజంలో స్త్రీలకు గౌరవం ఇవ్వడం మన సంస్కృతి మరియు కర్తవ్యమని నామ స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి పర్యటించి యం.వి. పాలెంలో రూ. 66.10 లక్షలతో నిర్మించ నున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, యం.వి. పాలెం నుండి గోళ్ళపాడు వరకు రూ. 2 కోట్ల 60 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కాచిరాజుగూడెం గ్రామంలో రూ. 18 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు రూ. 2 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో చింతపల్లి ఆరెకోడు తండ నుండి తిరుమలాయపాలెం బి.టి. రోడ్డు వరకు చేపట్టినహొరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.హొమార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందని, ధనిక రాష్ట్రమైన తెలంగాణను గత పాలకులు అప్పుల పాలు చేశారని, రాష్ట్ర అప్పులు ప్రతినెల చెల్లిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పేదల చిరకాల కోరిక సొంత ఇండ్లు ఉండాలని, ఆ కలను మన ఇందిరమ్మ రాజ్యం నెరవేరుస్తుందని, పాలేరు నియోజక వర్గానికి ఇండ్లు అధికంగా మంజూరు చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, సంక్రాంతి పండుగ నుంచి సాగు చేసే రైతులకు రైతు భరోసా పథకం అందిస్తామని అన్నారు.హొయం.వి. పాలెం గ్రామంలో కోటి రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని, పనులు ఇప్పటికే పూర్తి చేసి బిల్లులు అప్ లోడ్ చేశామని, రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత డ్రైయిన్ నిర్మాణం చేపడతామని అన్నారు.హొ రాబోయే వర్షాకాలం లోపు గోల్లపాడు నుంచి యంవి పాలెం రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ నెరవేరుస్తున్నామని అన్నారు.హొ
కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిహొ మాట్లాడుతూ కొత్తగూడెం నుంచి సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతూ మంత్రి వచ్చారని, అదేవిధంగా గత వరద సమయంలో వచ్చిన ఆపద మరోసారి రాకుండా 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ఖమ్మం కలెక్టరేట్ లో రివ్యూ చేశారని, జూలై నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు.హొ
ఈ కార్యక్రమంలోహొ రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహారావు,హొపాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Sri Arun Offcet Press. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu, "Mail I'd: telanganamuchatlu@gmail.com.